# The Baptist Tabernacle of Los Angeles


1329 South Hope Street, L.A. Civic Center

Mailing Address:
P. O. Box 15308
Los Angeles, CA 90015

Phone: (213) 744-9999

E-mail: rlhymersjr@sbcglobal.net

www.sermonsfortheworld.com

www.baptisttabernacle.com






Dr. R. L. Hymers, Jr.
Founding Pastor

Dr. Christopher L. Cagan
Pastor


డిసెంబర్, 2019

ప్రియ స్నేహితులారా:

మరి సంతోషకర క్రిస్మస్ పత్రిక మీకు పంపగలనని అనుకున్నాను. కాని, యదార్ధానికి, నేను మీకు చెప్పాలి గత ఏడాదిన్నరలో మేము వాస్తవంగా భయంకర సంఘ చీలికను అనుభవించాము.

అది గత సంవత్సరము చాలా నెలల క్రితమే ప్రారంభం అయింది. మన సీనియర్ డీకన్ ఇంకొక సంఘ కాపరితో రహస్య సమావేశాలు జరిపాడు. ఇద్దరు మన సంఘాన్ని నాశనము చెయ్యడానికి పథకము పన్నారు. ఇద్దరు కలిసి ఇంకొక సంఘము ప్రారంభించి మన దగ్గర నుండి చాలామందిని తీసుకెళ్ళాలనుకున్నారు. నేను దీనిని తెలుసుకునే సరికి పెద్ద సంఘ చీలిక అనివార్యమయింది.

ఒక పరిచారకుడు నన్ను "పోరాటములోనికి" దింపడం ద్వారా ఇది మొదలైంది. నేను కొట్లాట తిరస్కరించినందుకు, అతడు గుడి విడిచి వెళ్ళిపోయాడు. కొందరు అతని వెంట వెళ్ళారు. పరిచారకుల అధ్యక్షుడు తన అశ్లీల చిత్రాలు వెబ్ సైట్ లో ఉంచాడు. "చీలికదారులలో" ఒకరు అఫోటోలర్ నన్ను బెదిరించాడు, పోలీసులు జోక్యము చేసుకున్నారు. పరిచారకుల అధ్యక్షుడు అతని భార్య గుడి విడిచివెళ్ళిపోయారు.

ఆ సమయంలో, సీనియర్ పరిచారకుడు బహిరంగముగా చురుకుగా ఉన్నాడు. అతడు మన గుడి విడిచి మనలో చాలామందిని లాగడం మొదలుపెట్టాడు. సీనియర్ పరిచారకుడు దశాబ్దాలుగా మన గుడిలో నాయకుడుగా ఉన్నారు కనుక, చాలామంది అతని వెంట గుడి వదిలి వెళ్ళారు. చీలికయ్యే సరికి, మనలో సగం మందిని లాక్కెల్లాడు.

ఆ సమయంలో నా శారీరక సవాస్యము ఎక్కువై నేను ఆదివారము రెండు ఆరాధనలలో బోధింపలేకపోయాను. ఒక సెమినరీ విద్యార్థి ఆదివారము ఉదయము బోధించాడు. కాని అతని సన్నిహితులు చీలికలో వెళ్ళిపోయాము కాబట్టి అనుభవము లేదు

**మా వెబ్ సైట్ వందల కొలదీ పదము పదము ప్రసంగాలను నలభై-రెండు భాషలలో *WWW.SERMONSFORTHEWORLD.COM.* ద్వారా అంద చేస్తుంది.**

కాబట్టి నాతో నిలబడలేకపోయాడు. ఫిబ్రవరి 20న ఈ యవనస్థుడు నాతో సహవాసము తెంచుకున్నాడు. అతడు తన తల్లి గుడి విడిచి నూతన సువార్తిక సంఘాలు హాజరయ్యారు. ఇది విపరీతము, ఈ యవనస్థుని నా సన్నిహిత స్నేహితునిగా భావించాను. ఫిబ్రవరి 23న, నేను కాపరిగా పదవీ విరమణ చేసాను డాక్టర్ క్రిష్టాఫర్ కాగన్ కొత్త కాపరి అయ్యారు. నేను మా పరాయి కాపరిగా ఉన్నాను. కూటాలు హాజరు కాలేకపోయాను బలహీనత వలన. మార్చి 3 న, డాక్టర్ కాగన్ నా విరమణ ప్రకటించి తనను కాపరిగా చెప్పుకున్నాడు. డాక్టర్ కాగన్ గొప్ప క్రైస్తవుడు, పాస్టర్ వార్మ్ బ్రాండ్ తరువాత. అతని నాయకత్వము లేనిచో మన సంఘము కోలుకునేది కాదు.

కాని మంచి విషయాలు జరిగాయి. జనవరి 26 న మన వెబ్ సైట్ లో 41 వ భాష జమ అయింది. అదే రోజు (జనవరి 26) మన "యాప్" ఐఫోన్ ఆండ్రాయిడ్ లకు వెళ్ళింది. అప్పటి నుండి ప్రపంచమంతటా వేలాది మంది మన "యాప్" లో చేరారు, న్యూయార్క్ పట్టణము యూదుల మధ్య మిస్సెనరీకి, వందనాలు. తరువాత 42 వ భాష చేరింది - ఆఫ్రికాలోని మాలావీ భాష. ఫిబ్రవరి 23 న, డాక్టర్ కాగన్ అధికారిక కాపరి అయ్యారు నేను మామూలు కాపరిగా ఉన్నాను.

నేను ఈ శ్రమ అంతటిలో, బలహీనంగా అనారోగ్యంగా ఉన్నాను. నాతో నిలిచిన - నా భార్యకు నేను చాలా వందనస్థుడను. ఫిబ్రవరి 27 నుండి మార్చి 20 వరకు తనను విశ్రాంతి నిమిత్తము ఆరిజోనా తీసుకెళ్ళాను. మార్చి 20 న, నేను ఆదివారము సాయంకాలము శనివారము సాయంకాలాలు బోధించడం ఆరంభించాను.

తరువాత మన సంఘ భవనము అమ్మకానికి పెట్టబడింది. ఏప్రిల్ 14 నాడు నా 78 వ జన్మదినము జరుపబడింది. మే 7 న నేను మన సంఘములోని నమ్మకస్తులైన యవనస్తులకు శిష్యరిక గుంపులు ప్రారంభించాను, "సువార్త విస్ఫోటము" అనే శీర్షికతో. మే 22 నుండి మే 29 వరకు, డాక్టర్ కాగన్ నన్ను నా భార్యను శాన్ ప్రాన్సిస్కోకు తీసుకెళ్ళారు ఒక చైనీయ బాప్టిస్టు సంఘాన్ని కాపరిని చూడడానికి. మేము మైక్ ను మరియు మొనారైలీని కలిసాము, ఎక్కువ రోజులు సంఘ కాపరిగా ఉన్నందున నేను మారిన్ దేశం ప్రారంభించాను. మైక్ నాకు మంచి ప్రోత్సాహాన్ని ఇచ్చాడు, 50 వ వార్షికోత్సవానికి నన్ను బోధించడానికి పిలిచారు. మిగిలిన వారు నిర్దయులై, చీలిక విషయంలో నన్ను నిందించి, ఎక్కువ భాద కలిగించారు.

జూలై 28న డాక్టర్ కాగన్ 66 వ పుట్టిన రోజుకు ఒక పెద్ద సందడి చేసాము. అక్కడ ప్రకటింపబడింది శాన్ గాబ్రియేల్ వేలీలోని నూతన సంఘము, "ద చైనీయ బాప్టిస్టు టేబర్ నేకల్ ఆఫ్ గ్రేటర్ లాస్ ఎంజిలాస్ గా" పిలువబడుతుంది. కొత్త భవనము కొన్నాం పాతది ముగుస్తుంది.

తరువాత జూలై నెలలో శ్రీమతి హైమర్స్ ను మరియొకసారి సేలపై తీసుకెళ్ళాను. నా భార్య, ఇలియానా, నిస్సందేహంగా ప్రపంచమంతటిలో శ్రేష్టమైన సంఘ కాపరి భార్య. నా

కుమారుడు రోబర్ట్ లెస్లీ తనను తల్లిదండ్రులను ఇశ్రాయేలు పంపించాము. నవంబరు 17 న ఆదివారము ఉదయాలు సాయంకాలాలు కొనసాగే ప్రసంగాలు ఆరంభించాను. ఇది తొలిసారి నేను ఆదివారము రెండు ఆరాధనలలో బోధింపగలుగుతున్నాను. కాగన్ నాయకత్వములో మరియు కార్యముల వలన, ఇద్దరు యవనస్తులు రక్షింపబడ్డారు, చాలామంది చైనీయ విద్యార్ధులు మన గుడికి హాజరవుచున్నారు. డాక్టర్ కాగన్ లాస్ ఏంజిలాస్ లో ఇళ్ళు అమ్మేసి, సాన్ గాబ్రియేల్ భవనము దగ్గర ఇంకొక ఇల్లు చూస్తున్నాడు. కొన్ని నెలలలో కొత్త భవనములోనికి మారుతున్నాం.

సంఘ చీలిక ముగిసింది. కొన్ని దినాల క్రిందట, సిటీ అఫ్ హోప్ లో, కేన్సర్ నుండి బాగుపడ్డానని చెప్పారు. డాక్టర్ కాగన్, నా భార్య నా గృహములో నా పిల్లలతో మనవళ్ళతో, శ్రమ సమయములో మాతో నిలిచినా వారితో కృతజ్ఞత కూడిక జరుపుకున్నాం. అద్భుత సమయము గడిపాం!

దేవుడు మీ అందరిని దీవించును గాక! చైనీయ సంఘము ప్రారంభించిన మా కొరకు ప్రార్ధించండి!



నా కుటుంబము గూర్చి నేను గర్వపడుచున్నాను. ఎడమ నుండి కుడికి, వెస్లీ, లెస్లీ హన్నాతో, నేను, ఇలియానా సారాతో, లెస్లీ భార్య జిన్, ఇలియానా తల్లి లిండా మరియు ఆమె సహోదరుడు ఎర్విన్ క్యూల్లార్.

యేసు క్రీస్తు రక్షకుడు స్తుతి నొందును గాక!



ఆర్. ఎల్. హైమర్స్, జూనియర్.,
డి.మిన్., టివాచ్. డి., లిట్.డి.
ఫిలిప్పీయులకు 4:13

"సజీవులు దేశమున నేను, యెహోవా దయను పొందుచున్న నమ్మకము నాకు లేనియెడల నేనేమవుదును. యెహోవా కొరకు కనిపెట్టుకొని ఉండుము: ధైర్యము తెచ్చుకొని, నీ హృదయమును నిబ్బరముగా ఉంచుకొనుము: యెహోవా కొరకు, కనిపెట్టుకొని, యుండుము" (కీర్తనలు 27:13-14).

మా వెబ్ సైట్ వందల కొలదీ పదము పదము ప్రసంగాలను నలభై-రెండు భాషలలో ***WWW.SERMONSFORTHEWORLD.COM.*** ద్వారా అంద చేస్తుంది.